## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎ.రాజ శేఖర్ రెడ్డి

## రిట్ పిటిషన్ నంబరు.20/2015

**ఉత్తర్వు:**

రంగారెడ్డి జిల్లా, బాగ్ హయాత్ *నగర్,* ప్రస్తుత ఆదిత్యనగర్ లేఔట్ (నమూనా పత్రం)లోని సర్వే నంబరు.93లో ఉన్న రొడ్డును పిటిషనర్లు వినియోగించడానికి వీలు లేకుండా కాంపౌండ్ వాల్ ను నిర్మించే నిమిత్తం, రెండవ మూడవ ప్రతివాదుల చర్య చట్ట విరుద్ధమంటూ ఆదిత్యనగర్ రోడ్డులోని ప్లాట్ నంబర్లు 1 మరియు 8లోని స్థానికుల రాకపోలకకు అంతరాయం కలగజేయకుండా రెండవ, మూడవ ప్రతివాదులను ఆదేశించాల్సిందిగా కోరుతూ ఈ మ్యాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

పిటిషనర్లు 2,3 మరియు 4 తెలిపిన వివరాలు ప్రకారం వాళ్లు ఆదిత్యనగర్ కాలనీ వాసులు మరియు పిటిషనరు నంబరు.1 అసోసియేషన్ సభ్యులు. అప్పటి బాగ్ హయాత్ నగర్ గ్రామ పంచాయతి తమ టైటిల్ డిడ్స్ (హక్కు దస్తావేజులు)ను పరిశీలించిన తర్వాత లే ఔట్ (నమూనా పత్రం)ను ఆమోదించింది. పూర్వపు ఎల్బీనగర్ మునిసిపాలిటీ మరియు ప్రస్తుత జిహెచ్ఎంసి, ఎల్బీనగర్ సర్కిల్ లే ఔట్ లో యధోచితంగా రోడ్లని సూచిస్తూ పిటిషనరు నంబరు.1- అసోసియేషన్ సభ్యులు ఇళ్లు నిర్మించుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఆ ప్రకారంగా ఇళ్లు నిర్మించుకున్న సదరు సభ్యులు రెండో ప్రతివాదికి ఆస్తి పన్ను చెల్లించడం కూడా జరుగుతోంది. మూడో ప్రతివాది సమీపంలోనే రంగారెడ్డి జిల్లా, హయాత్ నగర్ గ్రామంలో 91 మరియు 92 సర్వే నంబర్లలోని కాలనీ. రెండు సర్వే నంబర్లు పక్కపక్కనే మరియు ప్రధాన రోడ్డుకు సంధానమయ్యే రోడ్డు ఈ రెండు సర్వే నంబర్లు నుంచి ముందుగు సాగుతుంది. మూడో ప్రతివాది- సొసైటీ లో ప్లాట్ నంబర్లు.113, 114, 213

ఇంకా 214 పౌర ప్రయోజనార్థం అనగా పార్కు, ఆసుపత్రి ఇంకా వినోదకార్యక్రమాల నిమిత్తం ప్రత్యేకించబడినవి.ఇది ఇలా ఉండగా మునిసిపల్ అధికారుల చర్యకు ప్రతిగా మూడో ప్రతివాది ప్లాట్ నంబర్లు 113,114, 213 ఇంకా 214 సంబంధించి భద్రతను ఆదేశించాల్సిందిగా కోరుతూ 2011 సంవత్సరంలో డబ్ల్యు.పి.నంబరు.26900/2011 దాఖలు చేశాడు.03-11-2011న ఈ కోర్టు సదరు రిట్ పిటిషన్ ను పరిష్కరిస్తూ పౌర ప్రయోజనార్థం ప్రత్యేకించిన భూముల్లో ప్రవేశించడానికి ఎవరినీ అనుమతించరాదని ప్రతివాదులను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ స్థితిలో మూడో ప్రతివాది, రెండో ప్రతివాదితో కలసి సర్వే నెంబరు.93 లోని పిటిషనర్ల ప్లాట్లలోకి వచ్చి ప్రభుత్వ రోడ్డు పొడవూతా కాలనీలోకి వెళ్ళే మార్గంలోని రొడ్డును అనుసంధానించే రొడ్డును కట్ చేస్తూ తవ్వించడం మొదలు పెట్టారు. పిటిషనర్లు, ఇతరులు రెండో మరియు మూడో ప్రతివాదులను సంప్రదించగా తాము తలపెట్టిన పనులకు ఆటంకం కలిగిస్తే క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ వాళ్లని బెదిరించారు. వెంటనే, 05-11-2014న పిటిషనర్లు ఇతరులతో కలసి పనులు నిలిపివేయాలని కోరుతూ నివేదన పత్రం సమర్పించారు, కానీ వాళ్ల నుంచి ఎలాంటి స్పందన, రాలేదు. ఆ తర్వాత 30-12-2014న రెండు, మూడు ప్రతివాదులకి చెందిన వ్యక్తులు యంత్రాలతో వివాదగ్రస్త స్థలంలోకి వచ్చి బేస్ మెంట్ మరియు కాంపౌండ్ వాల్ పనులు చేపట్టారు.పిటిషనర్లు వెంటనే 02-01-2015న రెండో ప్రతివాది అయిన జిహెచ్ఎంసిని సంబోధిస్తూ సర్వే నంబరు.93లోని ప్లాట్ నంబరు.1లో జరుగుతున్న పనులను నిలుపుదల చేయాల్సిందిగా కోరుతూ ఒక కాపీని రెండో ప్రతివాదికి అందజేశారు. అయినా సరే ఆ దిశగా ప్రతివాదులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ రిట్ పిటిషన్ దాఖలైంది.

07-01-2015న ఈ కోర్టు *యధాపూర్వస్థితిని మంజూరు* చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రోజు విషయం కోర్టు ముందుకు రాగానే రెండో ప్రతివాది తరపున విద్యావంతుడైన స్టాడింగ్ కౌన్సిల్ (స్థాయీ న్యాయవాది) వాదనలు వినిపిస్తూ పనులన్నీ మునుపే ఆపామని, పిటిషనర్లు 05-11-2014న దాఖలు చేసిన నివేదన పత్రం పైన మరియు ఆ తర్వాత 02-01-2015న దాఖలు చేసిన నివేదన పత్రం పైన పిటిషనర్లకి ఇంకా మూడో ప్రతివాదికి ముందుగా నోటీసులు జారీ చేసి ఆ తర్వాత తగు చర్యలు తీసుకుంటామని విన్నవించారు.

పై కారణాల రీత్యా, డిప్యూటీ కమిషనర్, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, సర్కిల్ కి, ఎల్బీనగర్ సర్కిల్, హైదరాబాద్ (రెండో ప్రతివాది) పిటిషనర్ దాఖలు చేసిన నివేదన పత్రాన్ని మూడో ప్రతివాదికి నోటీసు జారీ చేసిన పిమ్మట పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా ఆదేశించడమైనది. అప్పటి వరకు యధాపూర్వస్థితిని పొడిగించడమైనది.

ఆ ప్రకారంగా, రిట్ పిటిషన్ పరిష్కరించడమైనది. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

ఫలితంగా, ఇతర పిటిషన్లు ఏమైనా రిట్ పిటిషనులో మిగిలి ఉంటే వాటిని ముగించడమైనది.

న్యాయమూర్తి ఎ. రాజశేఖర్ రెడ్డి

తేదీ.29.01.2015